**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తావిభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ 24.09.2024** **సమయం 13.10గంటలు**

**ముఖ్యాంశాలు**

1. సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రిని కార్పొరేట్ తరహాలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలియచేశారు.

2. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో పాల్గొని, మహాత్మాగాంధీ స్వచ్ఛతా సూత్రాలను పాటించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

3. ములుగు పురపాలక సంఘం బిల్లుకు ఆమోదం తెలపాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కు పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క విజ్ఞప్తి చేశారు.

4.తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈ రోజు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

Sangareddy-damodara: సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రిని కార్పొరేట్ తరహాలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఒక ప్రకటనలో తెలియచేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రులలో ఆస్పత్రి పరిపాలన కొరకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. గత పదేళ్ల కాలంలో ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి అస్థవ్యస్తంగా మారిందని పేర్కొన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందుబాటులో ఉంచేందుకు తమ ప్రభుత్వం వేగవంతమైన చర్యలు చేపట్టిందని మంత్రి వివరించారు. అవసరమైన మేరకు వైద్యులు , వైద్య సిబ్బందిని నియమించడంతో పటుగా ఆసుపత్రుల్లో మందులను అందుబాటులో ఉంచామని , మౌలిక సదుపాయాలు మెరుగు పర్చడం జరుగుతున్నదని అన్నారు. (పిటీసీ)

Siddipet-Ponnam pabhakar: ప్రతి ఒక్కరూ స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో పాల్గొని, గాంధీజీ స్వచ్ఛతా సూత్రాలను పాటించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈరోజు ఉదయం హుస్నాబాద్ పట్టణంలోని స్టేడియంను మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించి క్రీడాకారులతో స్వచ్ఛతా హీ సేవా ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు వద్ద స్వచ్ఛత హి సేవా కార్యక్రమం లో భాగంగా గణేష్ నిమజ్జనం తరువాత ఉన్న వ్యర్థాలను స్వయంగా మంత్రి పొన్నం ప్రభాకర్ తొలగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ 2గాంధీ జయంతి వరకు కొనసాగుతుందని తెలిపారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఉండడానికి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. (పిటీసీ)

Mulugu municipality: ములుగు పురపాలక సంఘం బిల్లుకు ఆమోద ముద్ర వేయాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కు పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క విజ్ఞప్తి చేశారు. ఈ ఉదయం రాజ్ భవన్ లో మంత్రి గవర్నర్ ను కలుసుకుని ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ములుగు గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా మారుస్తూ 2022 లో అప్పటి ప్రభుత్వ హయాంలో శాసనసభ ఆమోదించిన బిల్లుకు ఆమోద ముద్ర వేయాలని మంత్రి కోరారు. బిల్లు వివరాలు ఈ సందర్భంగా గవర్నర్ కు అందజేశారు. అపట్లో మునిసిపాలిటీల సవరణ బిల్లులో ములుగు మునిసిపాలిటీని కలిపి హడావుడిగా శాసనసభ ఆమోదం పొందడం, పలు సాంకేతిక అంశాలు ముడిపడటంతో అప్పటి గవర్నర్ dr. తమిళి సై సౌందర్ రాజన్ బిల్లును రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. (msl)

Warangal - konda surekha: అక్టోబర్ 2వ తేదీ నుండి డిజిటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డులను ప్రతి కుటుంబానికి అందించనున్నట్లు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. నిన్న సాయంత్రం వరంగల్ లో జరిగిన సీఎం ఆర్ ఎఫ్, కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని 454 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. త్వరలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామని అన్నారు. అందరికీ ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యమని, అర్హత కలిగిన పేద కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు.( పిటీసీ)

Ministers tour: కాంగ్రెస్ చేపట్టిన మంత్రులతో ప్రజల ముఖాముఖి కార్యక్రమం రేపు ప్రారంభమవుతుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుటు బి. మహేశ్ కుమార్ గౌడ్

ఒక ప్రకటనలో తెలియచేశారు. ప్రతి బుధ , శుక్రవారాల్లో హైదరాబాద్ గాంధీ భవన్ లో మంత్రులు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. రేపు మంత్రి దామోదర రాజనరసింహ , 27న శ్రీధర్ బాబు, అక్టోబర్ 4న ఉత్తమ్ కుమార్ రెడ్డి , 9న పొన్నం ప్రభాకర్ , 11న సీతక్క , 16న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , 18న కొండా సురేఖ , 23న పొంగులేటి శ్రీనివాసరెడ్డి , 25న జూపల్లి కృష్ణారావు, 30న తుమ్మల నాగేశ్వరరావు ప్రజలతో మాట్లాడతారని తెలియచేశారు.( ప్రెస్ నోట్)

TTD: తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై స్వామీజీలు ఆందోళన చేపట్టారు. ఏపీ, తెలంగాణ సాధు పరిషత్ ఆధ్వర్యంలో ఈ ఆందోళన కొనసాగింది . తిరుపతిలోని తితిదే పరిపాలన భవనం ఎదుట నిరసన కారులు 'సేవ్ తిరుమల.. సేవ్ తితిదే' అంటూ నినాదాలు చేశారు. తిరుమలలో లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయాల్లో అన్యమతస్థులను ఉద్యోగులుగా నియమించవద్దని డిమాండ్ చేశారు. (డెస్క్ )

HYD – IT: హైదరాబాద్ లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. పది బృందాలుగా విడిపోయి ఎనిమిది చోట్ల ఈ దాడులు కొనసాగిస్తున్నారు. బంజారాహిల్స్ చెక్పోస్ట్ , మాదాపూర్, కూకట్ పల్లి లోని ప్రముఖుల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు చేస్తున్నారు. ఆదాయ లావాదేవీలకు సంబంధించిన ఫైల్స్ పరిశీలిస్తున్నారు. ( పిటీసీ)

Khammam – poguleti: రాష్ట్రంలో ఇప్పటికే కబ్జాలకు గురైన ప్రభుత్వ స్థలాలు, భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలని , ఇక మీదట భూములు కబ్జాలకు

గుర్తైతే రెవెన్యూ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు . ఖమ్మం నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ , ప్రభుత్వ భూములు , స్థలాలు కబ్జాచేసిన వారు ఏ స్థాయిలో ఉన్నా కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు . ఖమ్మం జిల్లాలోని ముంపు ప్రాంత ప్రజలకు ప్రభుత్వం అండగా వుందని , వారికి కావాల్సిన నిత్యవసర సరుకులు ప్రభుత్వమే అందజేస్తుందన్నారు . (పిటీసీ)

SANGAREDDY PTC : సంగారెడ్డి జిల్లాలోని సింగూర్ ప్రాజెక్టు వరద ఉధృతి పెరిగింది . ఎగువ నుండి వరద ప్రవాహం పెరగడంతో ప్రాజెక్టు 11వ నెంబర్ గేటు పైకి ఎత్తి 8వేల 142 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు . మరో 2వేల 882 క్యూసెక్కుల నీటిని వినియోగిస్తూ 17 మెగావాట్ల సామర్థ్యం గల 2 టర్బైండ్ల ద్వారా 0.5 మిలియన్ యూనిట్ల జల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. సింగూరు ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 29.91 టీఎంసీలు. (పిటీసీ)

scheduled byte – Manchiryala: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వంద రోజుల పాలన పై ప్రజల నుండి హర్షం వ్యక్తం అవుతున్నది. ఈ సందర్భంగా మంచిర్యాలకు చెందిన ఆదర్శ రైతు గాదె శ్రీనివాస్ మా ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ....(పిటీసీ)

బైట్...గాదె శ్రీనివాస్

Mahaboobabad- swachatha: అక్టోబర్ 2 నాటికి మహబూబాబాద్ జిల్లాలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు నిర్వహించి గ్రామాలను పరిశుభ్రం

చేస్తామని జిల్లా స్వచ్ఛత హీ సేవా కోఆర్డినేటర్ రవికుమార్ ఆకాశవాణికి తెలిపారు .
byte

Jagitylala- dy DMHO: ప్రజల ఆరోగ్య భద్రత లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ జగిత్యాల జిల్లాలో విజయవంతంగా అమలవుతోంది . ఈ పథకం ప్రవేశ పెట్టి ఆరు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లాలో అమలవుతున్న ఆయుష్మాన్ భారత్ పథకంపై జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ ఆకాశవాణి తో మాట్లాడుతూ ... (పిటీసీ)

Dy DMHO బైట్ mp3

TS rains: తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈ రోజు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. భద్రాద్రి , ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలర్టు జారీ చేసింది. హైదరాబాద్ జంటనగరాల్లో కూడా వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.(ప్రెస్ నోట్)

Janagon - job mela: జనగామ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఈ నెల 26న మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయ్ మెంట్ అధికారి యం. మల్లయ్య తెలిపారు. హైదరాబాదులోని అపోలో ఫార్మసీ కంపెనీలో ఏర్పడిన 50 ఖాళీలను ఈ మినీ జాబ్ మేళాలో భర్తి చేయడం జరుగుతుందన్నారు. భద్రాద్రి

కొత్తగూడెంలో కూడా ఎల్లుండి జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి తెలిపారు. జాబ్ మేళా కొత్తగూడెం మండల పరిషత్ కార్యాలయంలో జరగనుంది. (పీటీసీ)

Nalgonda – youth: జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో పాల్గొనే యువతీ యువకులు తమ పేరు వివరాలను రేపు సాయంత్రం 5గంటల లోపు పంపించాలని యువజన , క్రీడల అధికారి సీహెచ్ విష్ణుమూర్తిగౌడ్ తెలిపారు ... నృత్యం, పాటలు కవిత్వం , వ్యాసరచన , పెయింటింగ్ , హస్త కళలు , వంటి పన్నెండు అంశాల్లో పోటీలు నిర్వహించనున్నామని పేర్కొన్నారు.. అర్హత ఆసక్తి కలిగిన యువతీ యువకులు నల్లగొండ లోని జిల్లా యువజన సర్వీసుల కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ( పిటీసీ)